06ATP27_06ATP27.qxd 03-12-2024 PM 10:47 Page 1



## దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి..!

**మడకశిర టౌన్ నవంబర్ 3 ప్రభాకర్,**



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

వికలాంగత్వాన్ని జయించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులు తెలిపారు. దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని అదనపుఉపాధ్యాయులు సూచించారు. దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నుండి వైయస్సార్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. దివ్యాంగుల ర్యాలీని ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ప్రారంభించారు. అనంతరం ఈ సమావేశంలో ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మాట్లాడుతూ:దివ్యాంగులు వికలాంగత్వాన్ని జయించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని, పట్టుదలతో ముందుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను దివ్యాంగులు సద్వినియోగం చూసుకోవాలని సూచించారు, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు ప్రస్తావించిన విషయాలపై దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు,

## ఎన్ ఎస్ గేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే

**చెన్నేకొత్తపల్లి, డిశంబర్, 03 ప్రభాతవార్త**

మండలంలోని ఎన్. ఎస్. గేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ రవి నాయక్ ఆధ్వర్యంలో, మంగళవారం, ఆశ డే సమావేశం నిర్వహించారు .ఈ సమావేశము నకు ధర్మవరం డివిషన్ డిప్యూటీ డి ఎమ్ హెచ్ ఓ.డాక్టర్ సెల్వియా సాలొమాన్ , హాజరయ్యా రు, ఈ సందర్భంగా డిప్యూటీ, డిఎంహెచ్ఓ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో,తనిఖీ చేసి నెలలో జరిగిన హెల్త్ ప్రోగ్రెస్ గురించి సమీక్షించారు, ఈ సందర్భంగా,మండలం లో పనిచేయుచున్న ఎమ్ ఎల్ హెచ్ పి లు, ఏ ఎన్ ఎమ్ లు ఆశలు లకు సలహాలు, చూచనలు ఇచ్చారు, అలాగే డాక్టర్ రవి నాయక్ మాట్లాడుతూ, తొందరలో మన మండలం లోకి స్టేట్ టీం విజిట్ ఉన్నది, కావున ప్రతి ఒక్కరు హెల్త్ కార్డ్స్, రికార్డు లు కరెక్టుగా ఉంచుకోవాలన్నారు సి. హెచ్. ఓ లు, ఏ ఎన్. ఎం లు, హెల్త్ ఆశిస్టెన్స్ అందరు కలసి పిల్లలకు 4 రకాల వ్యాధులకు సంభందించి స్క్రీనింగ్ జరిగాలని స్కూల్ నందు పిల్లలందరికి అంగవైకల్యం రాకుండా, పిల్లలు పెరుగుదలకు, పిల్లలకు సంభందించిన మానసిక సమస్యలు ఉన్న పిల్లలు కు జిల్లా హాస్పిటల్స్ కు రేఫర్ చేయడం జర గాలని చెప్పెరు . పిల్లలు ఆడుకొనేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని, అలాగే కంటి సమస్యలు వస్తే దగ్గర లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి చూపించాలన్నారు ఈ కార్యక్రమం లో డాక్టర్ లు తో పాటు సి.హెచ్.ఓ, ఎమ్ ఎల్.ఎచ్.పి లు, ఏ.ఎన్.ఎమ్.లు,ఆశలు, శ్రీనివాసులు, వెంకటేష్., విష్ణు. హెచ్ ఏ. లు, పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

### వీరికి ప్రోత్సాహం అందిస్తే ప్రతి రంగంలో రాణిస్తారు.

**కొత్తచెరువు డిసెంబర్ 3 ప్రభాతవార్త**



దివ్యాంగుల దినోత్సవం లో మాట్లాడుతున్న డీఈఓ జి .క్రిష్టప్ప

దివ్యాంగుల పిల్లలకు సదుపాయాలు తో పాటు మంచి ప్రోత్సాహం అందిస్తే ఎంతో అభివృద్ధి చెందుతారని డీఈవో జి కృష్ణప్ప పేర్కొన్నారుకొత్తచెరువు పుట్టపర్తి బుక్కపట్నం మండలాల దివ్యాంగ విద్యార్థులు తల్లిదండ్రులు స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు మంగళవారం దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా డి ఈ ఓ, జి .కిష్టప్ప, జిల్లా ఐఈ కోఆర్డినేటర్ ఆనంద్ బాబు పుట్టపర్తి సత్యసాయి భక్తులు వినాయక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ దివ్యాంగుల పిల్లలను తక్కువగా అంచనా వేయరాదు వీరిని అన్ని రంగాలలో ప్రోత్సహించాలి సమగ్ర శిక్ష ద్వారా వీరికి ఎంతో సహాయ సహకారాలు అందించాము వీరికి చక్కటి సదుపాయాలు అందిస్తే ఎంతో అభివృద్ధి చెందుతారు అని తెలియజేశారు సమగ్ర శిక్ష ద్వారా ఎస్కార్ట్ అలవెన్సెస్ హోం బేస్డ్ గర్ల్స్‌స్టైఫండ్ ట్రాన్స్పోర్ట్ అలవెన్స్ 1179 మంది విద్యార్థులకు 31,77,000 అందించడమైనది మన జిల్లాలో 3137 మంది మంది విద్యార్థులు ఉన్నారు వీరందరికీ ఈ సదుపాయాలు అందిస్తున్నాము న్యూసీన్ మిషన్ ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు అన్ని మండలాలలో ఈ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం జరుగుతుందని కోఆర్డినేటర్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో భవితా కేంద్ర ఉపాధ్యాయులు కొత్తచెరువు పుట్టపర్తి బుక్కపట్నం ఐఆర్టీలు హై స్కూల్ ఐ ఈ డి ఎస్ ఎస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రంజిత్ భయ్యా... ఐడియా అదిరిందయ్యా!

**పుట్టపర్తి, డిసెంబర్ 3 ప్రభాతవార్త**



చక్రాల బండిపై గొడుగును తిరగేసి ప్లాస్టిక్ వస్తువులను అమర్చిన దృశ్యం

ముఖే ముఖే సరస్వతి.. అన్నారు. ఎవరిలో ఏ కళ దాగిందో తెలియదు. ఈ ఫోటోలో కనిపిస్తున్న యువకుడి పేరు రంజిత్. నెల్లూరు జిల్లా నుంచి జీవనోపాధి కోసం భగవాన్ సత్యసాయి జన్మదినోత్సవ వేడుకలకు ముందు పుట్టపర్తికి వచ్చాడు. ఒక మూడు చక్రాల చిన్న బండిపై గొడుగును తిరగేసి వస్తువులను అమ్మకోవడానికి వీలుగా అమర్చుకున్నాడు. అందులో రంగురంగుల ప్లాస్టిక్ పూలు... మహిళల అలంకరణ వస్తువులను అందంగా సర్దిపెట్టాడు. చక్రాలకుసైతం ప్లాస్టిక్‌బొకేలను అమర్చి.. వీధుల్లో అలా బండిని తోసుకెళుతుంటే... అందరి చూపు.. ఈ బండి వైపే! ఇలా పిల్లలను, పెద్దలను కళాత్మక వ్యాపారంతో ఆకర్షిస్తూ.. కుటుంబాన్ని పోషించుకుంటున్న ఈ యువకుడి ఐడియా అదుర్స్.. అంటూ స్థానికులు రంజిత్ ను అభినందిస్తున్నారు.

## ఇల్లు కూలిపోవడంతో నిరాశ్రయులైన కుటుంబం

**గుడిబండ డిసెంబర్ 3 ప్రభాతవార్త:**



కూలిపోయిన ఇంటిని చూపిస్తున్న మంజునాథ్

మండలపరిధిలోని కొంకల్లుగ్రామంలో ఆదిజాంబవ మంజునాథ్‌కుచెందిన ఇల్లు సోమవారం రాత్రి కురిసిన వర్షానికి కుప్పకూలింది. ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో అకస్మాత్తుగా ఇంటిపైకప్పు పడిపోయింది. అదృష్టవశాత్తూ ఎవరికీఎలాంటి ప్రమాదం జరగలేదు. ప్రస్తుతం కూలిపోయినఇంటి ఆవరణంలో ఇంటిసామాగ్రితో ఉంటున్నారు. నిరాశ్రయులైన తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మంజునాథ్ కుటుంబ సభ్యులు కోరారు.

## సంవృద్దిగా నీళ్లు..

### ఎమ్మెల్యేకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కృతజ్ఞతలు

**అగళి, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఉల్లెకెర దేవరహల్లి గ్రామ దేవత అయిన గుడ్డెద రంగనాథస్వామి గుడి, వడ్రహట్టి గ్రామ దాహార్తిని తీర్చడం కోసం ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్రతెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామిని ఒకబోరువేయించాలని అడిగినవెంటనే మంజూరు చేయించారని, బోరును తవ్వించగా సంవృద్దిగా నీరు పడ్డాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చశారు. బోరుమంజూరుచేయించిన జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివన్న, మండల తెలుగుదేశం పార్టీ నాకయకులకు గ్రామస్తులు కృతజ్ఞులు తెలిపారు.

## ప్రధానోపాధ్యాయు ని సస్పెన్షన్ వెంటనే ఉపసంహరించాలి

**కొత్తచెరువు డిసెంబర్ 3 ప్రభాతవార్త**



ప్రధానోపాధ్యాయులు సస్పెన్షన్ ఎత్తివేయాలని ఏడి నాగరాజుకు వినతి పత్రం సమర్పిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

ప్రధానోపాధ్యాయులు సస్పెన్షన్ వెంటనే ఉపసంహరించాలని ఏపీటీఎఫ్ సంఘ నాయకులు ఏడి నాగరాజుకు వినతి పత్రం సమర్పించారు.మడకశిర మండలం అమిదాల గొంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి చేతన్ ను, వరుస కు మేనమామ విరామ సమయంలో వచ్చి తీసుకెళ్లి దారుణంగా హత్య చేసిన సంఘటన కు భాద్యులు గా చేస్తూ బీలీ శ్రీ జాబేజ్ గారిని సస్పెండ్ చేయడం,అలాగే వ్యాయమ ఉపాధ్యాయురాలు ప్రసూన గారికి షోకాజ్ ఇవ్వడాన్ని తిశిగినీ సత్య సాయి జిల్లా శాఖ తీవ్రంగా ఖండించింది. పాఠశాల లో బోధన, బోధనేతర పనులతో తీవ్ర ఒత్తిడితో ఉన్న సస్పెన్షన్, షోకాజ్‌లు ఉద్యోగ, ఉపాధ్యాయులను మరింత ఒత్తిడికి గురి చేయడం తగదన్నారు ఈ కార్యక్రమంలో తిశిగినీ జిల్లా అద్యక్ష ప్రధాన కార్యదర్శులు కోడూరు శ్రీనివాసులు , ఆర్ చంద్ర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనంకి అశోక్ కుమార్ జిల్లా గౌరవ అద్యక్షులు పి. వి. మాధవ తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తపాలా సేవలను సద్వినియోగం చేసుకోండి

### - సూపరింటెండెంట్ విజయ్ కుమార్

**గుడిబండ డిసెంబర్ 3 ప్రభాతవార్త:**



తపాలా సిబ్బందితో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయంలో గుడిబండ, అమరాపురం, హేమావతి, రాళ్ళపల్లి తపాలా శాఖ సిబ్బందితో హిందూపురం సూపరింటెండెంట్ విజయ్ కుమార్ సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాలా సేవలను ప్రజలకు అందించేందుకు తపాలా సిబ్బంది కృషి చేయాలనితెలిపారు.ముఖ్యంగా తపాలాశాఖ అందిస్తున్న జీవితభీమా గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు జీవిత భీమా పట్ల అవగాహన కల్పిస్తున్న పలువురు సిబ్బందిని అభినందించారు. ప్రజలు కూడా తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుడిబండ,అమరాపురం మండలాల తపాలా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఆశా దినోత్సవం

**అగళి, డిసెంబర్ 3 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ శివానంద

అగళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే నిర్వహించారు. సమావేశానికి డాక్టర్ శివానంద అధ్యక్షత వహించారు. శిశువు పుట్టిన ఆరు నెలల తర్వాత తల్లి పాలతో పాటు అదనం గా ఇచ్చే ఆహారం గురించి డాక్టర్ శివానంద వివరించారు. మెత్తగా ఉడకబెట్టిన కూరగాయలు, రాగిజావ లాంటివి అందించాలన్నారు. గర్భవతులు తప్పనిసరిగా ఆరోగ్య కేంద్రంలో ప్రసవం చేయించాలన్నారు. సీజనల్ వ్యాధుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఉద్యోగులు నర్సా రెడ్డి, లక్ష్మిదేవి, మంజుళ, భూషణ్‌నాయక్, డాక్టర్ గాయత్రి, సుబ్బయ్య, సుందరయ్య, తదితరులు హాజరయ్యారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**అగళి, డిసెంబర్ 3 ప్రభాతవార్త**



దివ్యాంగుల దినోత్సవాన్ని జరుపుకుంటున్న దృశ్యం

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవాన్నిఘనంగా నిర్వహజంచారు. ఉదయం 10 గంటలకు దివ్యాంగులు పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి ఉమేష్ హాజరయ్యారు. భవితా కేంద్రంలో జరిగిన సమావేశంలో వీరు మాట్లాడారు. ప్రభుత్వం దివ్యాంగుల కోసం ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టిందని దివ్యాంగులసంక్షేమమే ప్రభుత్వ దేయమన్నారు. ఈ కార్యక్రమానికి హెచ్‌ఎం వరదరాజులు అధ్యక్షత వహజంచగా ముఖ్య అతిథులుగా ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయులు హసీనా,ఎమ్మార్సి సిబ్బంది తిప్పేస్వామి తదితరులు హాజరయ్యారు. వికలాంగులకు సమాజంలో చిన్న చూపు చూడకుండా అందరితో సమానంగాచూడాలని జడ్పిటిసి అన్నారు.

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

**రామగిరి, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని డిసెంబర్ 3న ఉదయం 10 గంటలకు రామగిరి భవితా కేంద్రం ఎమ్మార్సి నుంచి మండల్ తహశీల్దారు కార్యాలయం వరకు ప్రత్యేక అవసరాలు గల పిల్లతో పేరెంట్స్‌తో, రామగిరి ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం హరి ప్రసాద్, ఉపాధ్యాయులు ఎమ్మార్సి సిబ్బంది అందరూ కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వర్ధిల్లాలి, దివ్యాంగుల ఐక్యత వర్ధిల్లాలి, ఆర్‌పిడబ్ల్యూడి యాక్ట్ 2016 (దివా ్యంగుల చట్టం) వర్ధిల్లాలి వంటి నినాదాలతో ర్యాలీ నిర్వహించడం జ రిగింది. తర్వాత కార్యక్రమంలో భాగంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎంసీఓ శ్రీనివాసులు మాట్లాడుతూ.. దివ్యాంగులని చిన్న చూపు చూడకుండా వారి సామరా ్థ్యలను గుర్తించి అవకాశాలను కల్పిస్తే వారు అన్ని రంగాలలో రాణించగలరన్నారు. అలాగే దివ్యాంగులకు పదవ తరగతిలో ఉన్నటువంటి మినహాయింపులు గురించి వివరించారు. దివ్యాంగులు సంక్షేమ పథకాలను ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఐఆర్‌టి ఉపాధ్యాయులు రేణుక, రాధాలు మాట్లాడుతూ.. భవిత కేంద్రంలో జరిగే కార్యక్రమాల గురించి ఫిజియోథెరఫీకి సంబంధించినటువంటి అంవాలను గురించి వివరించారు. రామానుజన్ మాట్లాడుతూ.. దివ్యాంగ పిల్లలను బడిలో చేర్పించి వారి యొక్క అభివృద్ధికి తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ సిబ్బంది ఆజాద్, రాజవేఖర్, లక్ష్మినారాయణ, సిఆర్‌పిలు, ముత్యాలప్ప, గాయత్రి, వారది దివ్యాంగుల చిన్నారులు, తల్లిదండ్రులు ప్రత్యేక ఉపాధ్యాయులు బాలరాజు, రవికుమార్, రేణుక, రాధాలు పాల్గొనడం జరిగింది. దివ్యాంగుల పేరెంట్స్ రాశేఖర్, దివ్యాంగులకు బోనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి దివ్యాంగులకు ప్రోత్సాహక బహుమతులు అందించడం జరిగింది.

## విలువైన స్థలం అన్యాక్రాంతమవుతున్నా పట్టించుకునేదెవరు..?!

**- ఉరవకొండ సాయినగర్‌లో కొనసాగుతున్న పబ్లిక్ పర్పస్ స్థలం ఆక్రమణలు - స్థలం చుట్టూ కంచె కూడా ఏర్పాటు చేయలేని దుస్థితిలో మేజర్ పంచాయతీ - వివిధ ప్రాంతాల్లో విచ్చలవిడిగా, యధేచ్ఛగా కొనసాగుతున్న ఆక్రమణలు**



షిరిడిసాయి నగర్‌లోని పబ్లిక్ పర్పస్ స్థలాన్ని తాజాగా శుభ్రం చేయించిన దృశ్యం

**ఉరవకొండ, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలోగల షిరిడిసాయి నగర్‌లోని మేజర్ గ్రామ



ఇదివరకే ఆక్రమించి ఏర్పాటు చేసుకున్న రేకుల షెడ్డు

పంచాయతీకు చెందిన కోట్ల రూపాయలు విలువచేసే పబ్లిక్ పర్పస్ స్థలం (ప్రజా ప్రయోజనార్థం వదలబడిన స్థలం) కళ్ళముందరే అన్యాక్రాంతమవుతున్నా పట్టించుకునేవారే కరువయ్యారు. కాలనీలో జరిగిన స్థలాల లేఅవుట్‌లో గ్రామ పంచాయతీకు సర్వే నంబర్ 566/ఏలో 19 సెంట్ల స్థలం వదలబడింది. అయితే సదరు స్థలాన్ని గ్రామ పంచాయతీ ఇప్పటి స్వాధీనం చేసుకొని ప్రజా ప్రయోజనాలైన బడి, గుడి ఇతరత్రా అవసరాలకు కేటాయించకపోవడంతో దాదాపు 9 సంవత్సరాలుగా స్థలంలో ఆక్రమణ పర్వం నిర్విఘ్నంగా కొనసాగుతోంది. విలువైన ఖాళీస్థలంపై కన్నేసిన ఒకరు రేకుల షెడ్డును నిర్మించుకొని టీకొట్టును ఏర్పాటు చేసుకోగా తాజాగా దాని వెనుక స్థలాన్ని జేసీబీతో కొందరు శుభ్రం చేయించారు. నాడు స్థలాన్ని అక్రమించి షెడ్డు ఏర్పాటు చేసుకున్న సమయంలో దాన్ని తొలగించి స్థలాన్ని మేజర్ గ్రామ పంచాయతీ స్వాధీనం చేసుకోకపోవడంతో మళ్లీ అక్కడే ఆక్రమణల పర్వం కొనసాగుతోంది. షిరిడిసాయి నగర్‌లో సెంటు స్థలం బహిరంగ మార్కెట్‌లో దాదాపు 8 లక్షల నుండి 10 లక్షల రూపాయల వరకు ధర పలుకుతుందని తెలుస్తుండగా ఇంత విలువైన స్థలాన్ని పరిరక్షించుకోవడంలో గ్రామ పంచాయతీ అవలంభిస్తున్న నిర్లక్ష్యం విమర్శలకు తావిస్తోంది. ఇక్కడ అక్రమణల పర్వం మొదలైనప్పటి నుండి 'వార్త'లో అనేక వరుస కథనాలు వెలువడ్డాయి. కథనాలు వెలువడిన సమయంలో మాత్రం అక్కడికెళ్లి నోటీసులిచ్చి హంగామా చేయడం ఆ తరువాత పట్టించుకోకుండా వదిలేయడం మేజర్ పంచాయతీకు అలవాటుగా మారిపోయింది. పంచాయతీ స్థలాలను పరిరక్షించాల్సిన బాధ్యత అటు పంచాయతీ అధికారులపైనే కాకుండా పాలకపక్షంపై కూడా ఉండగా ఇప్పటికైనా వారిలో కదలిక వస్తుందో లేదో వేచి చూడాల్సి ఉంది.

## విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించిన పోలీసులు

**ఉరవకొండ, డిసెంబర్ 3 ప్రభాతవార్త**



వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

ఉరవకొండ యుపీఎస్ పోలీసులు మంగళవారం సాయంత్రం అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారి పాల్తూరు క్రాస్ రోడ్డులో విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఎస్ఐ పి.జనార్ధననాయుడు సిబ్బందితో కలిసి ప్రధాన రోడ్డు గుండా రాకపోకలు సాగిస్తున్న చిన్న, పెద్ద వాహనాలను ఆపి రికార్డులు, డ్రైవర్ల లైసెన్సులను పరిశీలించారు. రికార్డులు లేకుండా నిబంధనలు అతిక్రమించి వాహనాలను నడుపుతున్న వారి నుండి అపరాధ రుసం వసూళుచేసి వారికి రోడ్డు నిబంధనలు తెలియజేశారు. అతివేగం, అధికలోడ్‌తో, మద్యం సేవించి వాహనాలు నడపడంవల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పారా లీగల్ వాలంటీర్లుగా పనిచేయడానికి దరఖాస్తుల ఆహ్వానం

### -మండల న్యాయసేవాధికార కమిటీ ఛైర్‌పర్సన్ న్యాయమూర్తి డి.దుర్గా కళ్యాణి

**ఉరవకొండ, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

మండల న్యాయసేవాధికార కమిటీలో పారా లీగల్ వాలంటీర్లుగా పనిచేయడానికి అర్హత కల్గిన వారు ఈనెల 18వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని మండల న్యాయసేవాధికార కమిటీ ఛైర్‌పర్సన్, న్యాయమూర్తి డి.దుర్గాకళ్యాణి తెలిపారు. మంగళవారం ఈ మేరకు ఒక ప్రటకన విడుదల చేశారు. న్యాయవాదులు, అన్ని స్థాయిల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఉపాధ్యాయులు, ఉపన్యాసకులు, అంగన్‌వాడీ సహాయకులు, ప్రైవేటు లేదా ప్రభుత్వ వైద్యులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అన్ని శాఖల అధికారులు, యుజీ, పీజీ, న్యాయ విద్య, ఉపాధ్యాయ విద్య, కళలు, సామాజిక సేవలు అభ్యశిస్తున్న విద్యార్థులు, రాజకీయాలతో సంబంధంలేని స్వచ్ఛంధ సంస్థలు, క్లబ్బుల సభ్యులు, మైత్రీ సంఘాలు, విద్యావంతులైన ఖైదీలు (దీర్ఘకాలిక శిక్ష అనుభవిస్తూ కేంద్ర కారాగారాల్లో ఉన్నవారు) ఇరుగు పొరుగు జట్లలోని మహిళా సభ్యులు, సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంధ సేవకులు, పంచాయతీరాజ్, మున్సిపల్ సంస్థల వాలంటీర్లు, సహకార సంఘాల సభ్యులు, కార్మిక సంఘాల సభ్యులు అర్హులన్నారు. అభ్యర్థులు ఆఫీస్ ఆఫ్ ది ఛైర్మెన్ కమ్-జూనియర్ సివిల్ జడ్జి, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ, ఉరవకొండ వారికి బయోడేటాను స్వయంగా లేదా పోస్టు ద్వారా పంపవచ్చని పేర్కొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించేందుకు కృషి చేయండి

**మడకశిర డిసెంబర్ 03 ప్రభాతవార్త;**



న్యాయవాదులతో మాట్లాడుతున్న జడ్జి

ఈ నెల 14వ తేది శనివారం స్థానిక కోర్టు ఆవరణంలో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు మడకశిర జూనియర్ సివిల్ జడ్జి ఆర్.అశోక్‌కుమార్ తెలియజేశారు. మంగళవారం బార్ రూమ్‌లో న్యాయవాదులతో జడ్జి ఆర్.అశోకకుమార్ మాట్లాడుతూ 14 వతేది జరుగబోవు జాతీయ లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించేందుకు కృషి చేయాలని వారిని కోరారు. కక్షిదారులు మరియు రాజీ పడదగు కేసులు ఉన్నవారు ఈ జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమించి భవనాలు నిర్మిస్తున్నా పట్టించుకోరా..!

**- ఉరవకొండ మండల తహశీల్దార్ కార్యాలయం ముందు సీపీఎం పార్టీ ధర్నా - మామూళ్ల మత్తులో ఆక్రమణలను ప్రోత్సహించే వ్యవహరిస్తున్నారని ఆరోపణ**

**ఉరవకొండ, డిసెంబర్ 3 ప్రభాతవార్త**



రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

పట్టణ శివారు శివారు జాతీయ రహదారికి పక్కన కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించి భవనాలను నిర్మిస్తున్నా రెవెన్యూ, పంచాయతీ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీపీఎం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ, పంచాయతీ పబ్లిక్ పర్పస్ స్థలాలను పరిరక్షించాలని, నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చివేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సీపీఎం పార్టీ మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.క్రిష్ణమూర్తి, సీనియర్ నాయకులు జి.శీనప్ప తదితరులు మాట్లాడుతూ జాతీయ రహదారికి పక్కన ప్రభుత్వ భూమిని ఆక్రమించి కొందరు నిర్మాణాలు చేపట్టారని సర్వే చేయించి అక్కడ ప్రభుత్వ భూమి ఎంత ఉందో తేల్చి అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని, భూమి ఎవరూ ఆక్రమించకుండా హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని రెవెన్యూ, పంచాయతీ అధికారులను ఇదివరకే విన్నవించినా పట్టించుకోకుండా తూతూ మంత్రంగా కొలతలు వేయించి చేతులు దులుపుకున్నారని వాపోయారు. అధికారులు మామూళ్ల మత్తులో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణను విస్మరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భూ ఆక్రమణలను ఎవరు చేసినా ఉపేక్షించవద్దని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చినా ఇక్కడ అధికారులు మాత్రం వాటిని అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఉరవకొండలో ప్రభుత్వ, పంచాయతీ స్థలాల పెరిగిపోతున్న దృష్ట్యా వాటి పరిరక్షణకు జిల్లా కలెక్టర్ స్వయంగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ధర్నా అనంతరం రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్‌కు వినతపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంద్రావతి ఓబులేసు, సీపీఎం పార్టీ నాయకులు జి.వెంకటేశులు, బి.రవికుమార్, ఆర్.వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## త్రైత,సిద్ధాంత భగవద్గీత ప్రచారం

**చెన్నేకొత్తపల్లి, డిసెంబర్, 03 ప్రభాతవార్త**

మార్గశిర మాసం (ధనుర్మాసం) ప్రారంభంను పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కొత్త చెరువు 1 2 కమిటీ సభ్యు లఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించినటువంటి త్రైత సిద్ధాంత భగవద్గీత, అలాగే అనుబంధ ఆధ్యాత్మిక గ్రంథాలను మంగళవారం,సత్య సాయి జిల్లా, చెన్నే కొత్త పల్లి మండలం లోని ఆమిదాల కుంట గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథముల ప్రచారం, నిర్వహించారు, ఈ సందర్భంగా, ప్రచార కమిటీ సభ్యులు, మాట్లాడుతూ,మార్గ శిర మాసం లో శిరము అనగా తల అని మార్గం అనగా దారి అని, తల లోనికి దారి అనే విధానం ఉన్నది అని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు,దీపావళి పండుగ అర్థం ప్రకారం గురువు యొక్క జ్ఞానాగ్ని ని పొందిన శిష్యుడు కార్తీక మాసం లో దీపపు వెలుగు లో అనగా యోగ మార్గం లో ప్రయాణించిన శిష్యుడు ఇక్కడ మార్గశిర మాసం లో తలలోని ఆత్మ వద్దకు చేరుటకు సులభముగా దారి ఏర్పడుతుంది అనేందుకు గుర్తు గా ఉంది.... కాబట్టి మార్గశిర మాసం లో ఎంతో భక్తి ప్రపత్తులతో ఉండాలని , దైవ భక్తి తో గ్రంథ పఠనం తో జ్ఞానం లో ఉండాలని ప్రబోధించారు.. మార్గం లో ప్రయాణించి జీవుడు తాను శూన్య మాసమైన ధనుర్మాసం లో గురువును శరణు వేడి తాను శూన్యం గా మిగిలిపోతే ఉత్తరాయణం లో మోక్షం నకు చేరగలడని తెలియజేశారు, కార్యక్రమంలో,త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక కొత్తచెరువు 1 2 కమిటీ అధ్యక్షులు, సభ్యులు నాగేంద్ర , గంగ రత్న , శాంతి, శివ, కల్పన, పెద్దక్క, సునీత, సుగుణ, రమణమ్మ, రాధ, లక్ష్మీ , దేవిమ్మ, లు పాల్గొన్నారు..

## నూతన కార్యవర్గం ఏర్పాటు

**గుత్తి, డిసెంబర్ 3 ప్రభాతవార్త**



నూతన కమిటీ ఏర్పాటైన దృశ్యం

గుత్తి మండల చర్మకారుల సేవా సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటైంది. స్థానిక ఆర్అండ్‌బి అతిథిగృహంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగే రమేష్, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు అంజనప్రసాద్ ఆధ్వర్యంలో కమిటీ నియోజకవర్గం కన్వీనర్‌గా లాలెప్ప, ఉపాధ్యక్షులుగా నల్లబోతుల లాలెప్ప, ప్రధాన కార్యదర్శులుగా మంజు, అడవి రాముడులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, కాశీం, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధేశ్వరాలయాన్ని పరిశీలించిన పురావస్తుశాఖ అధికారులు

**అమరాపురం, డిసెంబర్ 3 ప్రభాతవార్త**



దేవాలయాన్ని పరిశీలిస్తున్న పురావస్తుశాఖ అధికారులు

మండలంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హేంజేరు శ్రీసిద్ధేశ్వరస్వామి దేవాలయాన్ని కేంద్ర పురావస్తుశాఖ అసిస్టెంట్ కమీషనర్ రజిత. స్థానిక అధికారులు మంగళవారం సందర్శించారు. ముఖ్యంగా పురాతన దేవాలయం సిద్ధేశ్వరస్వామి, దొడ్డేశ్వర, వల్లేశ్వరస్వామి దేవాలయాల ప్రహరీగోడ పడిపోవడంతో పరిశీలించారు. అదేవిధంగా దేవాలయం ముందు భాగంలో భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న మరుగుదొడ్లను పురావస్తుశాఖ అధికారులతో పాటు ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ మనునాయక్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ హరీష్, తదితర అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం ఎస్‌సి సెల్ అధ్యక్షులు జయకుమార్, ఉత్సవ కమిటీ ఛైర్మన్ కరేగౌడ్, ఎంపిటిసి ఓంకారస్వామి, నాయకులు నాగోనపల్లి మంజునాథ్, టైల్స్ నాగభూషణ్, గ్రామ కార్యదర్శి నరేష్‌బాబు, మహేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసి మాట్లాడుతూ ప్రహరీగోడ మరమ్మతుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం సిద్ధేశ్వరస్వామి దేవాలయంలో విశేషపూజల్లో పాల్గొన్నారు. విచ్చేసిన అధికారులకు ఆలయ అర్చకులు, ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఘనంగా డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ జయంతి వేడుకలు

**గుత్తి, డిసెంబర్ 3 ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

: స్థానిక పెన్షనర్ల కార్యాలయంలో మంగళవారం భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ 140వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జెన్నే కుళ్లాయిబాబు, స్వర్ణాంభ, రామ్మోహన్, లక్ష్మినారాయణరెడ్డి, గోవిందప్ప, మద్దిలేటి, వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



కార్య క్రమంలో ప్రసంగిస్తున్న యంఈఓ కృష్ణానాయక్

బ్రహ్మసముద్రం డిసెంబర్ 3(ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బవితకేంద్రం నందు అంతర్ జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ముందుగా ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయు రాలు యశోద జ్యోతిప్రజ్వలన చేసి కార్య క్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా యం ఈ ఓ కృష్ణా నాయక్ ప్రసంగిస్తూ దివ్యాంగులు అత్యంత ప్రతిభా వంతులని వారిని వారిపట్ల సమాజంలో ఎవ్వరూ కించపరచరాద ని.వారి భవిష్యత్తు పట్ల ఎవ్వరూ చిన్నచూపు చూడక నిరుస్సాహపడకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు ప్రోత్సాహం ఇవ్వాలని. వారికి మనోధైర్యం కలిపించి.వారి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఐ ఈ అర్ పి లు అరుణ.సుశీలలు ఈ కార్య క్రమం నిర్వహణకు చక్కని సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో మండలవిద్యాధికారి.2. కృష్ణా నాయక్. జిల్లాపరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు.ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు దివ్యాంగుల తల్లి తండ్రులు.యం అర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుకు న్యాయం జరిగేవరకు పోరాడుతాం

## - సీపీఐ తాలూకా కార్యదర్శి నాగార్జున

రాయదుర్గం టౌన్ డిసెంబర్ 03 ప్రభాతవార్త

రాయదుర్గం తాలూకా సిపిఐ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో బొమ్మనహాళ్ మండలంలో వరి పంటలను పరిశీ లన చేస్తూ సిపిఐ తాలూకా కార్యదర్శి నాగార్జున మాట్లాడు తూ... మొన్నటి రోజు వర్షానికి రైతులు కౌలురైతులు దాదాపు 20,25 ఎకరాలు 30 ఎకరాలు పంటలు సాగు చేసి లక్షల్లో పెట్టుబడులు పెట్టి పంటలు కోత సమయంలో వర్షానికి పంట నేలకొరగ డంతో ఇప్పటికే లక్షలు పెట్టు బడులు పెట్టి తీవ్ర ఆందోళన చేస్తున్నారని ఇన్ని లక్షల్లో పెట్టుబడులు పెట్టిన కనీసం మద్దతు ధర దక్కుతుందంటే కేవలం క్వింటాల ధర 2000 మాత్రమే మార్కెట్లో పలకడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే వరి కొనుగోలు చేపట్టి కనీసం మద్దతు ధర 3000 పైచిలుకు వేచించాలని ఇలాంటి సందర్భంలో రైతులను ప్రభుత్వం ఆదుకోవాల్సిన పరిస్థితి ఉంటే మళ్లీ బీమా పేరుతో వరికీ ప్రతి ఎకరానికి 630 రూపాయలు కట్టించుకోవడం మరి దారుణమ న్నారు. గత ప్రభుత్వంలో ప్రతి పంటకు బీమాను ప్రభుత్వమే చెల్లించుకు నేదీ కానీ ఇప్పుడు రైతుల పైన భారం వేయడం ఎంతవరకు సమంజసం అని రాష్ట్ర ప్రభుత్వాంని అడుగుతున్నామన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వమే బీమా చెల్లించుకుని రైతులకు ప్రతి ఎకరానికి 40వేల నుంచి 50,000 చొప్పున నష్టపరిహారాన్ని అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ, సిపిఐ, ఏపీరైతుసంఘం డిమాండ్‌చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న సీపీఐ పార్టీ బొమ్మణహాల్ మండలం ఇంచార్జ్ కోట్రేష్ ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్ష కార్యదర్శులు నర్సింహులు తిప్పేస్వామి రైతులు యన్నప్ప బసవరాజు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య

అగళి, డిసెంబర్ 3 ప్రభాతవార్త



ఉరివేసుకున్న దృశ్యం

మండలపరిధిలోని ఆర్‌జి హల్లి గ్రామానికి చెందిన జయన్న (56) మంగళవారం ఉదయం 9 గంటలకు ఇంటిలోని ఇనుప పైపుకు ఉరివేసుకుని ఆత్మహత్యచేసుకున్నట్లుఎస్ఐ వీరేష్ తెలిపారు. మృతునికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. తన అవసరాల కోసం దాదాపు 4 లక్షలను మృతుడు అప్పులు చేశ్యాడు. అప్పుల బాధ తాలలేక అప్పుల వారుతరచూ అడుగుతుండటంతో అప్పులు ఎలా తీర్చాలో తెలియక జీవితంపై విరక్తి చెంది ఇంటిలోనే ఇనుప పైపుకు తన పంచలో ఉరివేసుకు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని శవాన్ని పరీక్ష నిమిత్తం మడకశిరకుత రలించారు. మృతునికి ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నారు. గత మూడేళ్ల క్రితం భార్యకూడా ఆత్మహ చేసుకున్నారు. శవ పరీక్ష కోసం జమేదార్ ప్రకాష్ మడకశిర ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఎస్ఐ కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు.

# సకలాంగులతో సమానంగా దివ్యాంగులను ప్రోత్సహించాలి

ఉరవకొండ, డిసెంబర్ 3 ప్రభాతవార్త



దివ్యాంగ ఉపాధ్యాయులు రవీంద్రనాథ్‌రెడ్డిను సన్మానిస్తున్న దృశ్యం

సకలాంగులతో సమానంగా దివ్యాంగులను ప్రోత్సహించాలని మండల విద్యాధికారులు ఈశ్వరప్ప, రమాదేవి, ఫిజికల్ సైన్సు దివ్యాంగ ఉపాధ్యాయులు రవీంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోగల భవిత కేంద్రంలో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఇంచార్జ్ హెచ్‌ఎం రాజశేఖర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించగా వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల్లో దివ్యాంగులు ఉంటే వారికి సకలాంగులతో సమానంగా అన్ని రంగాల్లోనూ ప్రోత్సహిస్తే దివా ంగ విద్యార్థులు అద్భుతాలను చేసి చూపించగలరన్నారు. నేడు జాతీయ అంతర్జాతీయ ఎందరో దివ్యాంగులు వివిధ రంగాల్లో రాణించి ఎందరికో స్ఫూర్తినిస్తున్నారని వారి జీవిత విశేషాలను పిల్లలకు తెలియజేయాలన్నారు. ఈ సందర ్భంగా మండల విద్యాధికారి-2 రమాదేవి భవిత కేంద్రంలోని పిల్లలకు అవసరమైన మెటీరియల్‌ను సమకూర్చారు. ఆటల పోటీల్లో గెలుపొందిన పిల్లలకు ప్రోత్సాహక బహుమతులను అందించి దివ్యాంగ ఉపాధ్యాయులు రవీంద్రనాథ్‌రెడ్డిను సన్మానించారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్ర ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్.ఎర్రిస్వామి, ఎం.పుష్పావతి, శారద పాల్గొన్నారు.

# పాఠశాల పక్కన చెత్తాచెదారం తొలగింపు

ఉరవకొండ, డిసెంబర్ 3 ప్రభాతవార్త



పాఠశాల పక్కన చెత్తాచెదారాన్ని తొలగిస్తున్న పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు

పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల పక్కన పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించారు. చెత్తాచెదారం వేసి పాఠశాల పరిసరాలను డంప్‌యార్డుగా మార్చారని సోమవారం జనసేన పార్టీ నాయకులు నిరసన తెలియజేసిన క్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ స్పందించింది. పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ ఆదేశాలతో మంగళవారం ఉదయం పాఠశాల వద్దకు వెళ్లిన పారిశుద్ధ్య కార్మికులు ఆ ప్రదేశంలో చెత్తాచెదారం, వ్యర్థాలను శుభ్రంచేసి పొడి సున్నం చల్లారు. దీంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# మోడల్ ఆసుపత్రిగా తీర్చిదిద్దడమే లక్ష్యం..!

## -ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీలో డీసీహెచ్‌ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్
## -మరికొందరు వైద్యులు, నర్సుల కోసం ప్రతిపాదనలు తయారు చేస్తున్నట్లు వెల్లడి
## -ఇక్కడ వైద్యం అందించలేని కేసులను మాత్రమే రెఫర్ చేసేలా చర్యలకు ఆదేశం





ఇన్‌పేషెంట్లను పలుకరించి కేస్ షీట్‌ను పరిశీలిస్తున్న డీసీహెచ్‌ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, తమకు ఆసుపత్రిలోనే గది కేటాయించాలని డీసీహెచ్‌ఎస్‌ను కోరుతున్న 108 సిబ్బంది

ఉరవకొండ, డిసెంబర్ 3 ప్రభాతవార్త

ఉరవకొండ 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిను మోడల్ ఆసుపత్రిగా తీర్చిదిద్దడానికి అవసరమైన చర్యలు తీసుకొంటున్నామని డీసీహెచ్‌ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్ తెలిపారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి అవసరమైన సదుపాయాల కల్పనకై సమగ్ర నివేదిక తయారు చేయాలన్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు మంగళవారం ఆయన ఏపీఎంఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులునాయుడుతో కలిసి ఆయన ఆసుపత్రికి చేరుకొని స్థానిక ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఎన్.వెంకటస్వామి చౌదరితోపాటు ఆసుపత్రి బ్లూ ప్రింట్‌ను పరిశీలించి వివిధ విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తనను కలిసి విలేఖరులతో డీసీహెచ్‌ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్ మాట్లాడుతూ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆసుపత్రి నూతన భవనాల నిర్మాణం జరిగిందని ఇక్కడ రోగులకు 24 గంటలు మెరుగైన వైద్యసేవలు అంది తీరాలన్నారు. వైద్యులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కచ్చితంగా రోగులకు అందుబాటులో ఉండాలని, నైట్ డ్యూటీ డాక్టర్లు ఆసుపత్రి లోనే గ్రౌండ్ ఫ్లోర్‌లోనే ఉండేలా చర్యలు తీసుకొంటున్నామన్నారు. వైద్యుల హాజరు, లోకేషన్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామని ఫేస్ రికగ్నైజేషన్ హాజరును పకడ్బందీగా అమలు చేస్తున్నామన్నారు. ఆసుపత్రిలో అన్నిరకాల మందులను అందుబాటులో ఉంచామని ఛాతీ నొప్పితో వచ్చే వారికి వేసే 40వేల రూపాయలు విలువచేసే ఇంజక్షన్ కూడా అందుబాటులో ఉందన్నారు. డ్రగ్ స్టోర్‌లో అందుబాటులోలేని మందులను బయట నుంచి కొనగోలు చేసుకునే వీలుందని ఇందకై తమకు ముందుగా ప్రతిపాదనలు పంపాల్సి ఉంటుందన్నారు. సర్జన్లు, స్పెషలిస్టు వైద్యులు అందుబాటులో ఉన్నారు కాబట్టి ఇక్కడే డెలివరీలు జరుగాలని, అనస్తీషియన్ కూడా ఉన్నారని అవసరమైతే సిజేరియన్ ఆపరేషన్లు కొనసాగేలా చూస్తామన్నారు. కొందరు డబ్బులకు ఆశపడి ప్రైవేటు ఆసుపత్రులకు గర్భిణీలను పంపుతున్నట్లు పిర్యాదులున్నాయని వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్స్ రే ప్లాంటు, లాబోరేటరీ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉండేలా చూస్తామన్నారు. అత్యవసర వైద్యం కోసం వచ్చే రోగులు, క్షతగాత్రులు, ఆత్మహత్యా యత్నాలకు సంబంధించి కేసులకు కూడా ఇక్కడే వైద్యం అందించాలని అత్యవసరం అయితేతప్ప ఇక్కడ వైద్యం చేయలేని పరిస్థితుల్లో మాత్రమే రెఫర్ చేసేలా ఆదేశాలిచ్చామన్నారు. ఆసుపత్రి నుండి రెఫర్ చేసిన కేసులు ప్రభుత్వాసుపత్రికి కాకుండా సవేరా ఆసుపత్రికి తీసుకెళుతున్నారని పిర్యాదులు అధికంగా ఉన్నాయని ఆసుపత్రి ఆవరణంలో ప్రైవేటు ఆంబులెన్స్‌లు నిలపకుండా చూడాలని వైద్యాధికారిను ఆదేశాలిచ్చామన్నారు. శవాల గదికి మరమ్మతులు చేయించడానికి, లిఫ్టుకు, ఇతరత్రా మౌళిక వసతుల మెరుగనకు ఏపీఎంఐడీసీ ద్వారా ప్రతిపాదనలు తయారు చేయడం జరుగుతోందన్నారు. త్వరలోనే ఆసుపత్రి అభివృద్ధి సొసైటీను ఏర్పాటుచేసి క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించి నిధులను సక్రమంగా వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తామని వివరించారు. కాగా వార్డుల తనిఖీ చేసిన సందర్భంగా రోగులకు కేటాయించిన బెడ్లకు కనీసం బెడ్‌షీట్లు కూడా లేకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.

### 108 సిబ్బంది గదిని వెంటనే ఖాళీ చేయాలని ఆదేశం:

ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందించడానికి బ్లూ ప్రింట్ ఆధారంగా అన్ని విభాగాలకు గదులను కేటాయించాల్సి ఉంది కనుక సెకెండ్ ఫ్లోర్‌లో కేటాయించిన గదిని 108 సిబ్బంది ఖాళీ చేయాల్సిందేనని డీసీహెచ్‌ఎస్ పాల్ రవికుమార్ ఆదేశించారు. గది ఖాళీ కోసం ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఎన్.వెంకటస్వామి చౌదరి ఇచ్చిన నోటీసుకు అనుబంధంగా ఆయన మరో నోటీసు ఇస్తూ 108 సిబ్బందితో ఈరోజే గది ఖాళీ చేయించాలని పోలీసులను కోరారు. తమకు గది లేకపోతే రాత్రిపూట ప్రజలకు సేవలందించడానికి ఇబ్బందులు పడాల్సి వస్తుందని 108 సిబ్బంది విన్నవించగా ఆసుపత్రిలో ఇంతపెద్ద గది కేటాయించడం కుదరదని మీకు అంబులెన్స్ షెడ్ పక్కన నిర్మించిన రెస్ట్ రూమ్‌ను వినియోగించుకోవాలని డీసీహెచ్‌ఎస్ సూచించారు.

# వినూత్న ఆలోచనలకు వేదిక కానున్న ప్రాంతీయ పాలిటెక్ ఫెస్ట్-2024

## -పోస్టర్ల ఆవిష్కరణ, విద్యార్థుల ప్రాజెక్టుల పరిశీలనలో ప్రిన్సిపాల్ కె.అశ్రఫ్ అలీ

ఉరవకొండ, డిసెంబర్ 3 ప్రభాతవార్త



ప్రాంతీయ పాలిటెక్ ఫెస్ట్-2024 పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ కె.అశ్రఫ్ అలీ సిబ్బంది, విద్యార్థులు



విద్యార్థులు తయారు చేసిన వినూత్న ప్రాజెక్టును పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ సిబ్బంది

ఈనెల 4,5 తేదీల్లో అనంతపురంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగే ప్రాంతీయ పాలిటెక్ ఫెస్ట్-2024 విద్యార్థుల వినూత్న ఆలోచనలకు వేదిక కానుందని ప్రిన్సి పాల్ కె.అశ్రఫ్ అలీ అన్నారు. మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం ఆయన వివిధ శాఖల అధిపతులు వై.సురేష్‌బాబు, డా॥ సులోచన, అధ్యాపకులు జి.రాజేష్‌కుమార్, కె.ధనలక్ష్మి, కె.వెంకటేష్‌నాయక్, విద్యార్థులతో కలిసి ప్రాంతీయ పాలిటెక్ ఫెస్ట్-2024 పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం డిప్లొమో ట్రిపుల్ ఇఇ విద్యార్థులు రెండు బృందాలుగా అధ్యాపకులు పి.అనీల్, పి.వి.చైతన్యరెడ్డి సూచనల మేరకు తయారు చేసిన వినూత్న ప్రాజెక్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిని ్సపాల్ కె.అశ్రఫ్ అలీ మాట్లాడుతూ అనంతపురంలో జరిగే ప్రాంతీయ ఫెస్ట్‌లో విద్యార్థులు తమ ప్రాజెక్టులను ట్రిపుల్ ఇఇ విభాగాధిపతి వై.సురేష్‌బాబు పర్యవేక్షణలో ప్రదర్శిస్తారన్నారు. వ్యర్థ పదార్థాల నుంచి విద్యుత్ తయారు చేసే ప్రాజెక్టు, ఆర్డినో చిప్‌ను ఉపయోగించి ఆటోమెటిక్ నీరు పారుదల సౌకర్యం రైతులకు కల్పించే మరో ప్రాజెక్టును విద్యార్థుల బృందాలు తయారు చేశాయన్నారు. డిప్లొమో సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థుల బృందం అధ్యాపకులు జి.రాజేష్, డా॥సులోచన పర్యవేక్షణలో సివిల్ ఇంజనీరింగ్ ప్రాజెక్టుల్లో డ్రోన్ల ఆవశ్యకతను వివరిస్తారన్నారు. మండలంలోని పాఠశాలల్లో 9, 10 తరగతులు చదవుతున్న విద్యార్థులు పాలిటెక్ ఫెస్ట్‌కు సందర్శించి సృజనాత్మకతను పెంపొందించుకొని తమ ఆలోచనలకు పదునుపెట్టి నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని ప్రిన్సిపాల్ సూచించారు. ఇతర వివరాలకు వై.సురేష్‌బాబు మొబైల్ నంబర్ 80744 25979కు సంప్రదించాలన్నారు.

# బాలికలపై లైంగిక వేధింపులు అరికట్టడానికి కఠిన చర్యలు చేపట్టాలి

## -హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు బి.మోహన్‌నాయక్

ఉరవకొండ, డిసెంబర్ 3 ప్రభాతవార్త



విద్యార్థులతో మాట్లాడుతున్న హరిత దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు బి.మోహన్‌నాయక్

చదువుకొంటున్నచోట బాలికల రక్షణ ప్రశ్నార్థకంగా మారుతోందని విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులు కొందరు బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని వాటి నివారణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని హరిత దివ్యాంగుల సేవాసమితి రాష్ట్రఅధ్యక్షుడు బి.మోహన్‌నాయక్ డిమాండ్‌చేశారు. మంగళవారం ఆయన వజ్రకరూరుమండల కేంద్రంలోని ప్రభుత్వఉన్నత పాఠశాలలో విద్యార్థినులతోమాట్లాడారు. ఈసందర్భంగా బి.మోహన్‌నాయక్ మాట్లాడుతూ గురువులు కొందరు గురుతర బాధ్యతలు మరిచి వక్రబుద్ధితో ఆలోచించి లైంగికంగా వేధింపులకు గురిచేయడంలాంటి ఘటనలు అనేకం కొనసాగుతున్నాయని అలాంటి వారిని ఉపేక్షించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పసి పిల్లలు, బాలికలు, మహిళలు, వృద్ధులపై లైంగిక దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని కోరారు.

# విద్యుత్ చార్జీల పెంపుపై సిపిఐ ధర్నా

గుత్తి, డిసెంబర్ 3 ప్రభాతవార్త



వినతి పత్రం అందచేస్తున్న దృశ్యం

ప్రభుత్వం వినియో గదారులపై అదనపు భారం పడేవిధంగా పెంచిన విద్యుత్ చార్జీ లు యూజెస్ చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంచమని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తుతం యూజర్ చార్జీల పేరుతో వేల కోట్ల రూపాయలను ప్రజలపై భారం మోపారని విమర్శించారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రామదాస్, రాజుయాదవ్, రమేష్‌బాబు, మధుసూదన్‌రావు, నరసింహయ్య, వెంకట్రాముడు, నజీర్, డేనియల్, రామకృష్ణ, వెంకటేష్, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# హోరాహోరీగా రైల్వే కార్మికుల సంఘం ఎన్నికలకు సమాయత్తం -నేడే పోలింగ్

గుత్తి, డిసెంబర్ 3 ప్రభాతవార్త

దక్షిణమధ్య రైల్వే జోన్ పరిధిలో గుర్తింపు సంఘంకై జరుగుతున్న ఎన్నికలకు ఆయా కార్మిక సంఘాలు హోరాహోరీగా సమాయత్తమవుతున్నాయి. ఎన్నికలకు సంబంధించి బుధవారం మూడు పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ప్రధానంగా మజ్దూర్ యూనియన్, సంఘ్ సంఘాల మధ్య పోటీ నెలకొంది. 2007, 2013 ఎన్నికల్లో రైల్వే మజ్దూర్ యూనియన్ తన సత్తా చాటుకుంది. ఇటీవల జరిగిన కో ఆపరేటీవ్ సొసైటీ ఎన్నికల్లో వున్న 28 స్థానాలను మజ్దూర్ యూనియన్ కైవశం చేసుకుంది. దీంతో దాదాపు దశాబ్దం తరువాత జరుగుతున్న ఎన్నికల్లో ఉత్కంఠత నెలకొంది. మెజార్టీ కార్మికుల అభిప్రాయం మేరకు ఈ దఫా సైతం మజ్దూర్ యూనియన్ హాట్రిక్ సాధిస్తుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. డీజిల్‌షెడ్ పరిధిలో మొత్తం 1860 మంది ఓటర్లు వుండగా 3 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ నెల 4,5,6 తేదీల్లో జరగనున్న ఎన్నికల్లో గుర్తింపు కార్మిక సంఘం ఏదన్నది నిర్ణయం కానుంది.

# మాలమహానాడు నూతన కమిటీ ఏర్పాటు

అమరాపురం, డిసెంబర్ 3 ప్రభాతవార్త



నూతన కమిటీ ఏర్పాటు అయిన దృశ్యం

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మాలమహానాడు నూతన కమిటీని మాలమహానాడు మడకశిర నియోజకవర్గం అధ్యక్షులు పాండురంగమూర్తి, ప్రధాన కార్యదర్శి సోమకుమార్, కోశాధికారి జయరామప్ప సమక్షంలో కొత్త కమిటీని ఎన్నుకున్నారు. మండల మాల మహానాడు నూతన కమిటీ అధ్యక్షునిగా విరపసముద్రం నరసింహమూర్తి, ఉపాధ్యక్షునిగా ఉదుగూరు రాజశేఖర్, కార్యదర్శిగా హేమావతి కృష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శిగా నిద్రగట్ట సంతోష్, కోశాధికారిగా అమరాపురం నాగరాజు, ప్రధాన సలహాదారునిగా వలస చంద్రశేఖర్, ముఖ్య సలహాదారులుగా పరమేష్, శ్రీనివాసులు, కార్యవర్గసభ్యులుగా మారుతిప్రసాద్, నటరాజ్, హనుమంతరాజు, విజయకుమార్, రామకృష్ణ, అమర్నాథ్, దాసప్పలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాలమహానాడు ఉద్యోగ సంఘం గౌరవాధ్యక్షులుగా కాచికుంట ఆర్.వెంకటేష్, అధ్యక్షునిగా అమరాపురం ఆర్.తిప్పేస్వామి, ప్రధాన కార్యదర్శిగా అమరాపురం సి.తిప్పేస్వామి, సంయుక్త కార్యదర్శిగాపుల్లికుంట ఆర్.మల్లికార్జులను ఎన్నుకున్నట్లు నియోజకవర్గం మాలమహానాడు అధ్యక్షులు తెలిపారు. మాలమహానాడు తరుపున మాల కులస్తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని నూతన మాలమహానాడు మండల కమిటీని మరియు ఉద్యోగ సంఘం కమిటీని ఎనుకున్నట్లు నాయకులు తెలిపారు.

# రాష్ట్రంలో రెచ్చిపోతున్న మద్యం మాఫియా

## - కట్టడి చేయడంలో కూటమి ప్రభుత్వం ఘోరవైఫల్యం
## - విద్యుత్ చార్జీలు పెంచమని మాటతప్పిన ముఖ్యమంత్రి
## - సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్

గుంతకల్లు, డిసెంబర్ 3 ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న రాంభూపాల్

రాష్ట్రంలో మద్యం మాఫియా విచ్చలవిడిగా రెచ్చిపోతోందని సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ ధ్వజమెత్తారు. కట్టడి చేయడంలో కూటమి ప్రభుత్వం ఘోరవైఫల్యం చెందిందన్నారు. పట్టణ శివారులోని సిఐటియు కాలనీలో మంగళవారం ఆ పార్టీ 5వ పట్టణ మహాసభలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో విద్యుత్ చార్జీలను పెంచబోమంటూ ముఖ్యమంత్రి మాటతప్పారన్నారు. ట్రూఅప్ చార్జీల పేరుతో ప్రజలపై 20 వేల కోట్ల భారం మోపారన్నారు. అలాగే మద్యం షాపులను సమయపాలన లేకుండా నిర్వహించడంతో పాటు ఎక్కడ పడితే అక్కడ బెల్ట్‌షాపులు ఏర్పాటు చేసుకుంటున్నా అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. పిల్లలు, మహిళలు, దళితులపై దాడులు రోజురోజుకు పెట్రేగి పోతున్నాయన్నారు. గత ప్రభుత్వానికి భిన్నంగా పాలన అందిస్తానని కూటమి ప్రభుత్వాన్ని గెలిపిస్తే ప్రజలను నట్టేట ముంచారని ఆరోపించారు. ఉద్యోగాలు వస్తాయని ఎదురుచూసిన యువత, నిరుద్యోగులకు నిరాశ తప్పలేదన్నారు. గ్రూప్-1, గ్రూప్-2తో పాటు డిఎస్‌సి వాయిదా వేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగంటేందుకు భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గసభ్యులు నల్లప్ప, జిల్లా కార్యవర్గసభ్యులు బి.శ్రీనివాసులు, నాయకులు మారుతిప్రసాద్, కసాపురం రమేష్, సాకే నాగరాజు, జగ్గలి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా

గుంతకల్లు, డిసెంబర్ 3 ప్రభాతవార్త




ధర్నా నిర్వహిస్తున్న సిపిఐ నాయకులు

పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం ఆలూరురోడ్డులోని విద్యుత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. మండల కార్యదర్శి రాముురాయల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి మాట్లాడుతూ సర్దుబాటు చార్జీల పేరుతో ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచిందన్నారు. దీంతో ప్రజలపై 15 వేల కోట్ల భారం పడిందన్నారు. ప్రతిపక్షంలో వున్నప్పుడు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సర్దుబాటు చార్జీలపై కోర్టుకు వెళ్లారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక ఆయన నోరు మెదపడంలేదన్నారు. అసలే నిత్యావసరాల ధరలతో ప్రజలు సతమతవుతున్నారని ప్రభుత్వం స్పందించి విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరారు. అనంతరం విద్యుత్‌శాఖ ఏడిఇకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపినాథ్, వివిధ గ్రామాల శాఖా కార్యదర్శులు గురుస్వామి, దండు గోవిందు, నాగరాజు, సూర్యనారాయణ, ఏఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య, విద్యార్థి సంఘం నాయకులు వెంకట్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రబీలో పంటల సాగుచేసిన రైతులు బీమా చేయించుకోండి

## -వ్యవసాయాధికారి మంజునాథ్

అమరాపురం, డిసెంబర్ 3 ప్రభాతవార్త



వ్యవసాయాధికారి మంజునాథ్

మండలంలో రబీ సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులు పంటల బీమా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి మంజునాథ్ తెలిపారు. 2024-25 రబీ బీమా పథకం కింద సంవత్సరానికి పంటల వారిగా బీమా ప్రీమియం చెల్లింపుప్రక్రియ ప్రారంభమైనట్లు ఆయనతెలిపారు. ప్రీమియం చెల్లింపు నకు పంట రుణగ్రహీతలు నేరుగా బ్యాంకు ద్వారానే చెల్లించాలన్నారు. రబీ సీజన్ పంట రుణాలు పొందని రైతులు కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ప్రీమియం చెల్లించవచ్చన్నారు. నేరుగా ప్రీమియం చెల్లించే రైతులు ఆధార్‌కార్డు, బ్యాంకు పాసుపుస్తకం, పట్టాదారుపాసుపుస్తకం, పంట ధృవీకరణపత్రం, ఆధార్ అనుసంధానమైన మొబైల్ నెంబర్, తదితర వివరాలు జతపరుస్తూ మీసేవా కేంద్రాల్లో గాని, పోస్టాఫీసుల్లో గాని నమోదు చేసుకోవచ్చున్నారు. లేదా రైతులు స్వయంగా ఎన్‌పిసిఐ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చున్నారు. ఈ నెల 15లోపు వేరుశనగ, టమోటా పంటలకు, ఈ నెల 31వతేదీ వరకు వరి పంట సాగుచేసిన రైతులు ప్రీమియం చెల్లించేందుకు అవకాశం వుందన్నారు. ఎకరా వరి సాగుకు 630 రూపాయలు, ఎకరా వేరుశనగకు 480 రూపాయలు, ఎకరా టమోటాకు 1600 రూపాయలు ప్రీమియం చెల్లించాలని ఆయన తెలిపారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

గుంతకల్లు, డిసెంబర్ 3 ప్రభాతవార్త



పిల్లలకు బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం

పట్టణంలోని లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి-2 సుబ్బరాయుడు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కృషి పట్టుదల వుంటే దివ్యాంగులు సాధించలేనిది ఏమి లేదన్నారు. వికలత్వం మనిషికే కాని మనసుకు కాదని పేర్కొన్నారు. సమగ్రశిక్ష వికలాంగుల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోందని తల్లిదండ్రులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం మోదీనాబాద్ డిపిఇపి ప్రధానోపాధ్యాయులు ఖలీల్ సొంత ఖర్చుతో పిల్లలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలన ప్రధానోపాధ్యాయులు శివప్రసాద్, ఐఇఆర్‌టి శ్రీధర్, తిప్పేస్వామి, తదితరులు పాల్గొన్నారు.

